### ఆర్యన్ శుక్లా

మహారాష్ట్రకు చెందిన 14 ఏండ్ల ఆర్యన్ శుక్లా ఒకే రోజు ఫిబ్రవరి 14న ఆరు గిన్నిస్ రికార్డులను సృష్టించాడు. 50 ఐదు అంకెల సంఖ్యలను 25.19 సెకన్లలో కూడి రికార్డు సాధించాడు. 100 నాలుగు అంకెల సంఖ్యలను అత్యంత వేగంగా 30.9 సెకన్లలో కూడిక, 200 నాలుగు అంకెల సంఖ్యలను నిమిషం 9.68 సెకన్లలో కూడిక, 20 అంకెల సంఖ్యను 10 అంకెల సంఖ్యతో అత్యంత వేగంగా అంటే 5 నిమిషాల 42 సెకన్లలో భాగించడం, 2 ఐదు అంకెల సంఖ్యల 10 సెట్స్‌ను అత్యంత వేగంగా 51.69 సెకన్లలో గుణించడం, 2 ఎనిమిది అంకెల సంఖ్యల 10 సెట్స్‌ను అత్యంత వేగంగా 2 నిమిషాల 35.41 సెకన్లలో గుణించడం, 100 నాలుగు అంకెల సంఖ్యలను 30.9 సెకన్లలో కూడిక చేశాడు.

# ప్రొఫెషనల్ కోర్సుల ‘మణి’హారం

## మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్

**మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (MAHE) 60 సంవత్సరాలకు పైగా విద్యను అందిస్తూ తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుంది. ఇది ఒక మెడికల్ కాలేజీతో ప్రారంభమై నేడు అనేక విద్యాసంస్థలతో విరాజిల్లుతుంది. విద్యార్థుల విజయాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పరిశోధనలు, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్స్ బట్టి, అక్టోబర్ 2020లో విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ‘ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ (IoE)’గా గుర్తింపు పొందింది. 60కు పైగా దేశాల నుంచి 35,000కు పైగా విద్యార్థులు కర్ణాటక రాష్ట్రం ఉడుపి జిల్లాలోని ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్నారు. సుమారు 3000కు పైగా అధ్యాపకులున్నారు. ఆరోగ్య శాస్త్రాలు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్, హ్యుమానిటీస్, లిబరల్ ఆర్ట్స్, సామాజిక శాస్త్రాలు వంటి అనేక ప్రొఫెషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.**



- MAHEకి మంగళూరు, బెంగళూరు, జంషెడ్‌పూర్‌లో ఆఫ్ క్యాంపస్‌లు, దుబాయ్ (యూఏఈ)లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఉన్నాయి. మంగళూరు క్యాంపస్ వైద్య, దంత వైద్య విద్యను అందిస్తుంది. బెంగళూరు రీ జనరేటివ్ మెడిసిన్, ఇంజినీరింగ్, ఆర్ట్ అండ్ డిజైన్, హ్యుమానిటీస్, లిబరల్ ఆర్ట్స్, సామాజిక శాస్త్రాలు, లా, మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. దుబాయ్ క్యాంపస్ ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఆర్కిటెక్చర్, ఇన్ఫర్మేషన్ సైన్సెస్, మీడియా కమ్యూనికేషన్ కోర్సులు అందిస్తుంది.
- ప్రస్తుతం MAHE దేశ, విదేశాల్లోని క్యాంపస్‌లలో సుమారు 300కు పైగా ప్రోగ్రామ్‌లను 31కి పైగా స్ట్రీమ్స్‌లో అందిస్తుంది. ఇవి అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌డాక్టోరల్ స్థాయిల్లో ఉన్నాయి.
- ఇది దేశంలోని సిక్కిం, జైపూర్, మలేషియా, కరీబియన్‌లోని ఆంటిగ్వా వంటి ప్రాంతాల్లో కూడా క్యాంపస్‌లను నిర్వహిస్తుంది.
- సిమ్యులేషన్ ల్యాబ్, ఇన్నోవేషన్ సెంటర్స్, లైబ్రరీస్ వంటి ఎన్నో సౌకర్యాలు ఉన్నాయి.
- విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్పోర్ట్స్ ఫెసిలిటీస్‌ను కూడా అందిస్తుంది. ఉదాహరణకు బ్యాడ్మింటన్, స్క్వాష్, టెన్నిస్, వాకింగ్ ట్రాక్, జిమ్ ఉన్నాయి.

**ఇంజినీరింగ్ అడ్మిషన్స్**

**ఎంట్రన్స్ టెస్ట్:** మణిపాల్ ఎంట్రన్స్ టెస్ట్ (MET) 2025 అనేది మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MAHE మణిపాల్), సిక్కిం మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (SMU సిక్కిం), మణిపాల్ యూనివర్సిటీ (MU) జైపూర్, మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులో బీటెక్ ప్రోగ్రామ్స్‌లో అడ్మిషన్లకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది. – ప్రవేశ పరీక్ష అనంతరం MET ర్యాంకర్లకు మాత్రమే ఆన్‌లైన్ బీటెక్ కామన్ కౌన్సెలింగ్ ప్రాసెస్ నిర్వహిస్తుంది.

- అడ్మిషన్స్ ప్రక్రియ మొదలైంది. మణిపాల్‌లో 2 ఫేజ్‌లలో పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ తేదీలు మారవచ్చు. కాబట్టి వెబ్‌సైట్‌ను రెగ్యులర్‌గా ఫాలో కావాలి.

**ముఖ్య తేదీలు**

- మొదటి విడత అడ్మిషన్ చివరి తేదీ మార్చి 15. పరీక్ష ఏప్రిల్ 18, 19లో ఉంటుంది. కౌన్సెలింగ్ జూన్‌లో నిర్వహిస్తారు. మొదటి విడత చివరి తేదీ తరువాత రెండో విడత దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. మెరిట్ లిస్ట్‌ను MET స్కోరుకు 50% వెయిటేజీ, 10+2 పరీక్షల్లో (ఫిజిక్స్+మ్యాథ్స్+కెమిస్ట్రీ+ఇంగ్లిష్) పొందిన మార్కులకు 50% వెయిటేజీతో రూపొందిస్తారు. గుర్తింపు పొందిన బోర్డు లేదా సంస్థ నుంచి 10+2 లేదా తత్సమాన కోర్సు ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులు తప్పనిసరిగా చదివి ఉండాలి. వీటితో పాటు కెమిస్ట్రీ/బయోటెక్నాలజీ/బయాలజీ లేదా ఏదైనా టెక్నికల్ వొకేషనల్ సబ్జెక్ట్ మూడో ఆప్షనల్‌గా చదివి ఉండాలి. ఆప్షనల్ సబ్జెక్టుల్లో కనీసం 50 శాతం మార్కులు రావాలి.
- https://www.manipal.edu/mu/admission/indian-students/online-entrance-exam-overview.html
- దరఖాస్తు ఫీజు– రూ. 600+1400
- ఇంటర్‌లో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్ కచ్చితంగా ఉండాలి. కెమిస్ట్రీ లేదా సంబంధిత ఆప్షనల్స్ ఉండొచ్చు. 50% అగ్రిగేట్ ఉండాలి.

**పరీక్ష విధానం**

- ఎంట్రన్స్ పరీక్షలో 60 ప్రశ్నలుంటాయి. సమయం 120 నిమిషాలు. రెండు సార్లు పరీక్ష రాసే అవకాశం ఉంది.
- MCQ కరెక్ట్ సమాధానానికి 4 మార్కులు, తప్పు జవాబుకు నెగెటివ్ 1 మార్కు. MCQ ప్రశ్నలు మ్యాథమెటిక్స్ (15), ఫిజిక్స్ (10), కెమిస్ట్రీ (10), ఇంగ్లిష్ (10). న్యూమరికల్ ఎంట్రీ ప్రశ్నలు మ్యాథమెటిక్స్ (5), ఫిజిక్స్ (5), కెమిస్ట్రీ (5). న్యూమరికల్ ఎంట్రీ ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ ఉండదు.

### సిలబస్

#### మ్యాథమెటిక్స్

- Sets, Relations and Functions, Complex numbers and Quadratic equations, matrices and determinants, Permutation and combinations, Binomial Theorem and applications, Sequence and Series, Limit, Continuity and differentiability, Integral Calculus, Differential equations, Coordinate geometry, 3D geometry, Vector algebra, Statistics and Probability, Trigonometry.

#### ఫిజిక్స్

- Units and Measurements, Kinematics, laws of motion, Work energy power, Rotational motion, Gravitation, Properties of Solids and Fluids, Thermodynamics, Oscillations and Waves, Kinetic theory of gases, Oscillations and Waves, Electrostatics, Current electricity, Magnetic effects of current and magnetism, EMI, AC, EM Waves, DNRM, Electronic Devices, Atoms and Nuclei, Experimental Physics

#### కెమిస్ట్రీ

- Basics, Atomic structure, Chemical bonding, Thermodynamics, Solutions, Equilibrium, Redox Reactions, Electro chemistry and Chemical kinetics, Classification of elements, Periodicity, P block, d and f block, coordination compounds, Organic Chemistry Basics, Purification and characterisation of organic compounds, Org Compounds containing Halogen, O, N, Alcohols, Phenols and Ether, hydrocarbons, Biomolecules and Practical Chemistry

#### ఇంగ్లిష్

- Grammar, Reading comprehension, Punctuation, Vocabulary
- https://www.manipal.edu/ content/dam/manipal/mu/documents/Admissions/adm2024/btech_met_syllabus_2025%20v1.pdf
- కోర్స్ ఫీజు ఎంచుకున్న ప్రోగ్రాంను బట్టి 4 సంవత్స రాలకు రూ. 13 లక్షల నుంచి రూ. 22.5 లక్షల వరకు అవుతుంది.
- ఏరో నాటికల్, ఆటోమొబైల్, సివిల్, కెమికల్, ఎలక్ట్రానిక్స్, మెకాట్రానిక్స్, బయో మెడికల్, కంప్యూటర్ సైన్స్ అండ్ స్పెషల్ ప్రోగ్రామ్స్ వంటి అనేక బ్రాంచీలున్నాయి.

#### ప్లేస్‌మెంట్

- కెరీర్ కౌన్సెలింగ్ సెల్, ప్లేస్‌మెంట్ సెల్, కాంపిటీటివ్ పరీక్ష ట్రైనింగ్ విద్యార్థులకి అందుబాటులో ఉంటాయి. 300కు పైగా టీమ్స్, 50కి పైగా ఫార్చ్యూన్ 500 కంపెనీలు ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తుంటాయి.
- అనలిటిక్స్, కోర్ ఇంజినీరింగ్, ఎడ్యుటెక్, హెల్త్‌కేర్, కన్సల్టింగ్, సప్లయ్ చైన్, కోర్ ఇన్ఫర్మేషన్ టెక్ లకు సంబంధించి అనేక కంపెనీలు ప్లేస్‌మెంట్స్ చేపడుతుంటాయి. 2024 ప్లేస్‌మెంట్స్‌లో ఇప్పటి వరకు సుమారు 73% మందికి మంచి ప్యాకేజీలతో ఉద్యోగాలు లభించాయి. అందులో హయ్యెస్ట్ ప్యాకేజీ రూ. 51 లక్షలు, యావరేజ్ రూ. 10 లక్షలు.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 7386660269
www.gyanville.in



## సీఐటీడీలో డిప్లొమా కోర్సులు

**హైదరాబాద్ బాలానగర్‌లోని ఎంఎస్ఎంఈ – సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ)లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

**కోర్సుల వివరాలు**

1. **డిప్లొమా ఇన్ టూల్, డై & మౌల్డ్ మేకింగ్ (డీటీడీఎం)**
   - **కోర్సు కాలవ్యవధి:** నాలుగేండ్లు
   - **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణత. ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం మార్కులు వస్తే సరిపోతుంది.
   - **వయస్సు:** 15–19 ఏండ్ల మధ్య ఉండాలి.
2. **డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్&కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (డీఈసీఈ)**
   - **కోర్సు కాలవ్యవధి:** మూడేండ్లు
   - **అర్హతలు:** పదోతరగతి పాసైతే చాలు
   - **వయస్సు:** 19 ఏండ్లు మించరాదు
3. **డిప్లొమా ఇన్ ఆటోమేషన్&రోబోటిక్స్ ఇంజినీరింగ్ (డీఏఆర్ఈ)**
   - **కోర్సు కాలవ్యవధి:** మూడేండ్లు
   - **అర్హతలు:** పదోతరగతి ఉత్తీర్ణత. 19 ఏండ్లు మించరాదు
4. **డిప్లొమా ఇన్ ప్రొడక్షన్ ఇంజినీరింగ్ (డీపీఈ)**
   - **అర్హతలు:** పదోతరగతి, 19 ఏండ్లు మించరాదు
   - **కోర్సు కాలవ్యవధి:** మూడేండ్లు
   - **ఎంపిక:** జాతీయస్థాయిలో ప్రవేశ పరీక్ష ద్వారా
   - **పరీక్ష విధానం:** పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంది. పదోతరగతి స్థాయిలో మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లిష్, ఆప్టిట్యూడ్ అండ్ జనరల్ నాలెడ్జ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష కాలవ్యవధి గంటన్నర.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** మే 22
**పరీక్ష తేదీ:** మే 25
**పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
**వెబ్‌సైట్:** https://citdindia.org

## ఐవోబీలో అప్రెంటిస్

**దేశవ్యాప్తంగా ఉన్న శాఖల్లో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐవోబీ)లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

**మొత్తం ఖాళీలు:** 750

- వీటిలో ఏపీలో 25, తెలంగాణలో 31 ఖాళీలు ఉన్నాయి.

**అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణత.

**వయస్సు:** 2025, మార్చి 1 నాటికి 20–28 ఏండ్ల మధ్య ఉండాలి.

**శిక్షణ వ్యవధి:** ఏడాది

**ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, లోకల్ లాంగ్వేజ్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా

**ఆన్‌లైన్ టెస్ట్ విధానం**

- జనరల్ /ఫైనాన్షియల్ అవేర్‌నెస్–25, జనరల్ ఇంగ్లిష్–25, క్వాంటిటేటివ్ అండ్ రీజనింగ్ ఆప్టిట్యూడ్–25, కంప్యూటర్/సబ్జెక్ట్ నాలెడ్జ్–25 ప్రశ్నలు ఇస్తారు
- మొత్తం 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు
- పరీక్ష కాలవ్యవధి 90 నిమిషాలు

**స్టయిఫండ్:** నెలకు సెమీ అర్బన్/రూరల్ ఏరియా–రూ.10వేలు, అర్బన్ ఏరియా–రూ.12వేలు,మెట్రో ఏరియా రూ. 15 వేలు ఇస్తారు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** మార్చి 9
**ఆన్‌లైన్ పరీక్ష తేదీ:** మార్చి 16
**వెబ్‌సైట్:** https://www.iob.in/Careers

## డాక్టోరల్ ప్రోగ్రామ్

**విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో డాక్టోరల్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **ప్రోగ్రామ్:** డాక్టోరల్ ప్రోగ్రామ్ (పార్ట్ టైం, ఫుల్ టైం)
- **విభాగాలు:** ప్లానింగ్, ఆర్కిటెక్చర్, బిల్డింగ్ ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో మాస్టర్స్, డిగ్రీ ఉత్తీర్ణత.
- **ఎంపిక:** రెండు దశల్లో నిర్వహించే పరీక్షల ద్వారా

**ముఖ్యతేదీలు**

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 15
- **వెబ్‌సైట్:** https://spav.ac.in